భారత్ @75 ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా నిర్వహించిన జిల్లా గ్రామీణ రూరల్ రహదారి సెమినార్ వారోత్సవల్లో భాగంగా తేది:19.08.2021 నాడు ఆర్.కె. డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించినైనది.

దీనికి గాను ముఖ్య అతిథులుగా శ్రీ డి.సాయాగౌడ్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా ప్రజా పరిషత్, కామారెడ్డి మరియు ప్రత్యేక అతిథులుగా శ్రీ పి.ప్రభాకర్, పర్యవేక్షక అభియంత, పి.ఆర్ నిజామాబాద్ గారు మరియు శ్రీ.బి.వీరానంద్ రావు గారు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, పిఐయు కామారెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీ. యస్.మురళి, ఉప కార్యనిర్వహక అభియంత కామారెడ్డి మరియు శ్రీ పి.రమేశ్ నాయక్ మేనేజర్ కాయిర్ బోర్డ్ గారు ఆహ్వానితులుగా సమావేశము నిర్వహించినారు.

ఈ కార్యక్రమము ముఖ్య అతిథి శ్రీ డి.సాయాగౌడ్ గారు మాట్లాడుతూ గ్రామీణ రహదారులు నూతన టెక్నాలజీ ఉపయోగించి నాణ్యతతో నిర్మించినచో గ్రామాలు అభివృద్ధి చెందుతాయి తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. దీనిలో ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టర్లపాత్ర కీలకమని అన్నారు.

ఇందులో భాగంగా శ్రీ.బి.వీరానంద్ రావు గారు మాట్లాడుతూ జిల్లాలో PMGSY పై పేజ్–1 2000సం. నుండి పేజ్–3 2021 సం.లు వరకు జరిగిన రోడ్ల పనులు మరియు బ్రిడ్జిల ప్రగతి గురించి వివరించినారు.

ఈ సందర్భంగా బి.టి రోడ్ల ల పైనా కేజ్ వీల్స్ నడపకుండా నిరోధించవలసినదిగా ప్రతి ఒక్కరి భాధ్యతగా మరియు రోడ్లను ఇష్టారీతిగా ఆక్రమించకుండా తప్పకుండా ఉండాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చెసినారు.

శ్రీ. పి.రమేశ్ నాయక్ మేనేజర్ కాయిర్ బోర్డ్ గారు పవర్‌పాయింట్ ప్రజెంటెషన్ ద్వారా నూతన టెక్నాలజి(కాయిర్ టెక్నాలజీ) ని ఉపయోగించి ఏ విధంగా రోడ్లను నిర్మించవచ్చునో పనిని తక్కువ ఖర్చుతో, ఎక్కువ నాణ్యతతో అతి తక్కువ సమయంలో ఏ విధంగా నిర్మించవచ్చునో వివరించినారు.

శ్రీ పి.ప్రభాకర్, పర్యవేక్షక అభియంత, పి.ఆర్ నిజామాబాద్ గారు మాట్లాడుతు పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించినారు.

శ్రీ. శంకర్ నాయక్ , జడ్.పి.టి.సి. గాంధారి, శ్రీ కె. హన్మండ్లు, జడ్.పి.టి.సి. రాజంపేట్ మరియు ప్రజా ప్రతినిధులు , కాంట్రాక్టర్లు , జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు కార్యక్రమములో పాల్గొన్నారు.